
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శుక్రవారం 31 జనవరి 2025


## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మండలంలో పర్యటన

✦ ఎన్నికల నియమాల్ని అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం

✦ పాపన్నపేట ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



పాపన్నపేట మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావాలిని పాటించాలని జిల్లా కలెక్టర్ రావుల్ రాజ్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయ శాసనమండలి, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ బూతులను ఆయన పరిశీలించారు. రెండు గదులను పాపన్నపేటలో ఎంపిక చేశామన్నారు. ఒకటి పట్ట బద్రుల ఎమ్మెల్సీ మరొకటి ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు .ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించకుండా జాగ్రత్త పడాలని ఎన్నికల నియమాల్ని ఎవరైనా ఉల్లంఘించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించిన కలెక్టర్**

మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి ప్రత్యేక తరగ తులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులు బాగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు, విద్యార్థులను భౌతిక శాస్త్రానికి సంబంధించిన ప్రశ్నలను అడిగి జవాబులను రాబట్టారు విద్యార్థులు సంతృప్తికరమైన జవాబులు ఇవ్వడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పాపన్నపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించి అభినందించారు .ఆయన వెంట పాపన్నపేట తహసిల్దార్ సతీష్, ప్రధానోపాధ్యాయులు మహేష్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

### ఉపాధి కూలీల మృతిపట్ల కేంద్ర మంత్రి
## బండి సంజయ్ దిగ్భ్రాంతి

✦ సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు ఫోన్

✦ అన్ని విధాలా ఆదుకోవాలని కోరిన కేంద్ర మంత్రి

✦ ఆర్థిక సాయం, ఉద్యోగం ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పిన కలెక్టర్


మిగతా 4లో




## చేర్యాల గడ్డ స్ఫూర్తితో రెవెన్యూ డివిజన్ సాధిస్తాం




◆ ఐక్యం పోరాటాలకు సిద్ధంచేర్యాల కళలకు కాణాచిఇక్కడ అన్ని కార్యాలయాలు ఉన్నాయి..

◆ చిన్న కోరికను నెరవేర్చాలి

◆ ఒక్క జీవో ఇస్తే చాలు రెవెన్యూ డివిజన్ వస్తది

◆ రెవెన్యూ డివిజన్ సాధన కొరకు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి.


మిగతా 5లో


### నిత్యం ప్రజా సమస్యలను వెలికిదీసే పత్రిక
## సూర్య దినపత్రిక



చేర్యాల/మేజర్ న్యూస్ : చేర్యాల :-నిత్యం ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నది పత్రిక సూర్య దినపత్రిక అని చేర్యాల సిఐ ఎల్ శ్రీను అన్నారు. ఈ సందర్భంగా గురువారం సర్కిల్ కార్యాలయంలో సూర్య దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలను వెలికిదిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్సై నిరేష్ ,మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ పోలీస్ కానిస్టేబుల్,సూర్య రిపోర్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## 6లక్షల 50వేల విలువగల ఎండు గంజాయి గంజాయి పట్టివేత




మిగతా 5లో


## యువత డ్రగ్స్ జోలికెళ్లొద్దు

-ఏఎస్ఐ శంకర్ రావు




మిగతా 8లో

# కొల్చారం మండలానికి 28 లక్షల నిధులు మంజూరు



కొల్చారం మేజర్ న్యూస్: మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకంలో 2024- 25 సంవత్సరానికి గాను మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొండా సురేఖ అనుమతితో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి ఆదేశాలతో మెదక్ కొల్చారం మండలానికి 9 పనులకు 28 లక్షల నిధులను మంజూరు చేసినందుకు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఇట్టి నిధులకు ప్రొసిడింగ్ ఇచ్చిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మరియు డిఆర్డిఏ పిడి అధికారులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు మరియు మాజీ ఎమ్మెల్యే మధన్ రెడ్డి జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు ఇటీ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్స్ పూర్తి చేసి అన్ని నిధులను కూడా త్వరగా పూర్తి చేయాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది అలాగే తుక్కాపూర్ మరియు కొల్చారం ఎం పీ హెచ్ ఎస్ స్కూల్లో టాయిలెట్ ప్రాబ్లం ఉందని తెలిసిన వెంటనే వాటికి రెండు లక్షలు రూపాయలు ఇట్టి నిధుల నుండి పెట్టడం జరిగింది. గ్రామానికి రెండున్నర లక్షల చొప్పున సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గడిచిన 13 నెలల్లో ఇటు సంక్షేమాన్ని మరియు గ్రామాల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ అత్యధికంగా మాకు నిధులు మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు.

## గ్యారెంటీలే కాంగ్రెస్ కు ఉరితాళ్లు : మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : భారత జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్బంగా నారాయణఖేడ్ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మరియు గులాబీ శ్రేణులు అనంతరం తెలంగాణా రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఈ రోజుకి 420 రోజులు పూర్తి అయినా ఇచ్చిన 420 హామీలలో విఫలం అయినా కాంగ్రెస్ ప్రభుత్వంనికి సతబుద్ధి ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, రామ్ సింగ్, విట్టల్ రావు పటేల్, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, కౌన్సిలర్ అభిషేక్ శెట్కర్, ముజామిల్,కో ఆప్షన్ సభ్యులు లాయక్, ఉబడ్, గోపాల్, మాజీ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు యాదులా, గని, మండల పార్టీ ఉపాధ్యక్షులు



నరసింహులు యాదవ్,మాజీ సర్పంచులు వెంకన్న, సంగప్ప,యాకూబ్, శ్యామ్ రాజు నాయక్, రాములు నాయక్, దత్తు, రాజు సల్మాన్, సిద్ధు,గోపి, నాయకులు కోణం అంజయ్య, నారాయణ, నరసింహ గౌడ్, గంగారెడ్డి, శ్రీధర్ పటేల్, మచ్చేందర్, బాలరాజ్ సాగర్, ప్రశాంత్ సాగర్, శంకర్ నాయక్, సర్దార్ నాయక్, శ్రీకాంత్ సాయి, యాదవ్, సలీం, సురేష్, మల్లేష్, చింటూ కర్ణం రాజు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు .

## గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించిన బిఆర్ ఎస్ నాయకులు

**- 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.**

**- కాంగ్రెస్ పార్టీ నాయకులకు మంచి బుద్ధి ఇమ్మని గాంధీ విగ్రహాన్ని ప్రార్థించారు.**

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పిలుపుమేరకు బి ఆర్ఎస్ పార్టీనాయకులు గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి ప్రార్థించారు అబద్ధపు హామీలు ఇచ్చి పదవిలోకి వచ్చిన కాంగ్రెస్ జనవరి 30 నాటికి 420 రోజులవుతుంది మోసపూరిత వాగ్దానాలతో సీఎం గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారు ఎలక్షన్లో 420 వాగ్దానాలు ఇచ్చి హామీలను పాతరేసి టెన్షన్ డ్రైవర్స్ డ్రామాలతో కాలాన్ని వెల్లదీస్తున్నారు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్నారు వంద రోజుల్లో ఇచ్చిన హామీలను పూర్తి చేస్తామని చెప్పి 420 రోజులైనా హామీల పట్ల కాంగ్రెస్ పార్టీ విఫలమైనది రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి హామీల పట్ల ప్రజలను మోసం చేస్తున్నారు బి ఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని చెప్పి అబద్ధాలు ఆడుతున్నారు2021వ సంవత్సరంలో కెసిఆర్ రేషన్ కార్డు ఇచ్చిన సభలో భట్టి విక్రమార్క ఉన్నారు మేము అధికారంలో ఉన్నప్పుడు కరోనా లాక్ డౌన్ నోట్ల రద్దు లాంటి సంక్షోభ పరిస్థితులను కెసిఆర్ గవర్నమెంట్ ఎదుర్కొంది ఆ టైంలోనే కెసిఆర్ 28275 కోట్ల రుణమాఫీ చేశారు బి ఆర్ఎస్ పార్టీ గవర్నమెంట్ లో ఉన్నప్పుడు రైతులకు ఇచ్చే10 వేల రైతుబంధును రేవంత్ రెడ్డి బిచ్చిమిస్తున్నారు అని అన్నారు ఇప్పటికి కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చి 420 రోజులైనా రైతుబంధు రైతు భరోసా ఇవ్వలేదు ఈ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక బి ఆర్ఎస్ పార్టీపై నిందలు వేస్తుంది ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన రోజు నుంచే హామీలపై రకరకాల సాకులతో కాలాన్ని వెల్లబుచుతుంది కొన్ని పథకాలకు లేనిపోని నిబంధనలు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రయత్నాలు రేవంత్ రెడ్డి చేస్తున్నారు ఇటువంటి



మోసపూరిత హామీలు చెప్పి ప్రజలను మోసాలను చేస్తున్న కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రజలు బుద్ధి చెప్తారు ప్రజలకు అన్ని విధాల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అండగా ఉంటారు తక్షణమే మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి వేడుకున్నారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ మండల సీనియర్ నాయకులు ముత్యంప్రవీణ్ కుమార్ ఏడుపాయల మాజీ డైరెక్టర్ గౌరీ శంకర్ కొల్చారం తాజా మాజీ సర్పంచ్ రాజా గౌడ్ కొల్చారం సొసైటీ చైర్మన్ మనోహర్ కొల్చారం మండల నాయకులు యండుగల కృష్ణ గ్యాస్ కృష్ణ పాంద్ర వెంకటశం మరియు మండల నాయకులు పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో బండరాళ్లు మీద పడి తల్లి, కూతురు మృతి



అక్కన్నపేట, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామం లోని ఉపాధి హామీ పనుల్లో ప్రమాదం జరిగి బండ రాళ్లు మీద పడడంతో తల్లి కూతురు దుర్మరణం పాలైన విషాద ఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట్ మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన కందారపు సరోజన (45) మమత (28) రోజు మాదిరిగానే మహాత్మా గాంధీ జాతీయ హామీ పథకంలో భాగంగా కూలి పనికి వెళ్లి మట్టిని తవ్వుతున్న క్రమంలోనే పైన ఉన్న పెద్ద పెద్ద బండ రాళ్లు సరోజన,మమత మీద పడిపోయి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు ఉపాధి కూలీలు రేణుక, స్వరూపలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని చనిపోయిన సరోజన మమతలను బండరాళ్ల మధ్య నుంచి అతి కష్టం మీద బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన రేణుక స్వరూపలను 108 అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ముమ్మరం చేశారు.

# అంగన్వాడీలో ఘనంగా ఈసీసీ



కొండపాక మేజర్ న్యూస్: మండల పరిధిలోని సుబ్బారెడ్డిపల్లి గ్రామంలో ఒకటవ అంగన్వాడి కేంద్రం లో రిలయన్స్ ఫౌండేషన్ క్రై ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా ఈసీసీ డే నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పద్మ సి ఆర్ పి గౌతం ఆధ్వర్యంలో పిల్లలకు ఆటపాటలతో పాటు విద్య అందించడంలో పిల్లలకి అవగాహన కల్పించారు కథ పూర్వ గణిత భావనాలతో పాటు పిల్లలకు తల్లుల ప్రత్యేక కృతజ్ఞతలు అంత్యాక్షరి మ్యూజికల్ చైర్ డ్రాయింగ్ వేయించడం నిర్వహించారు అనంతరం బహుమతులు అందజేశారు పాటల ద్వారా పిల్లలకు కూరగాయలు పండ్లు వాహన తదితర అంశాల అభినయ గేయాల ద్వారా అవగాహన కల్పించారు ప్రతి నెల రెండు తెలుగు రెండు ఇంగ్లీష్ పాటలు నేర్పిస్తావని అన్నారు పిల్లల తల్లిదండ్రులు పిల్లలకి అర్థం అయ్యేలా ఇంటి వద్ద నేర్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కమిటీ సభ్యులు సుభాష్ ఏఎన్ఎం శ్యామల ఆశ కవిత తల్లులు తదితరులు పాల్గొన్నార.

## మైనర్ బాలిక పై అత్యాచార నిందితుడికి రిమాండ్

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఓ మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి అత్యాచారం చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కేసుకు సంబంధించిన వివరాలను సిఐ రవీందర్ రెడ్డి వెల్లడించారు.కామారెడ్డి జిల్లా కు చెందిన కడారి తరుణ్ (20) మున్సిపాలిటీలోని చర్చి బస్తీలో నివసిస్తూ ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నాడు. కాగా గత కొంతకాలంగా ఓ మైనర్ బాలికకు దగ్గరై మాయ మాటలు చెప్పి అత్యాచారానికి పాల్పడ్డాడు.ఈ విషయంలో పోక్సో యాక్ట్, ఎస్సీ ఎస్టీ, పి ఓ ఏ యాక్ట్ కేసులు నమోదు చేసి డిఎస్పి రవీందర్ రెడ్డి నిందితుడిని రిమాండ్ కు తరలించారు.

## ఫ్లెక్సీలు బ్యానర్లు పోస్టర్లు తొలగింపు




జిన్నారం మేజర్ న్యూస్:రాష్ట్ర ఎన్నికల అధికారుల ఆదేశాలతో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.ఈ మేరకు బొల్లారం మున్సిపల్ కమిషనర్ సూచనతో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ మున్సిపాలిటీలోని పలు చౌరస్తాలలో ఏర్పాటు చేసిన రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు బ్యానర్లను తొలగించారు.అదేవిధంగా నాయకుల విగ్రహాలకు ముసుగులు తొడిగారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, పాల్గొన్నారు.ద

## కారు ఢీకొని వ్యక్తికి గాయాలు



కొండపాక మెజర్ న్యూస్: మండల పరిధిలో వెలికట్ట చౌరస్తా కారు ఢీ కొట్టి వ్యక్తికి గాయాలైన సంఘటన గురువారం జరిగింది నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన చల్లార రామ్ రెడ్డి తన టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై జనగామ రోడ్డు నుండి హైదరాబాద్ రోడ్డుపై సిద్దిపేట వైపు వెళుతుండగా హైదరాబాదు నుండి అతివేగంగా వచ్చిన కారు రామ్ రెడ్డి వి ఢీకొట్టారు అతనికి తీవ్ర గాయాలు కాగా రోడ్డుపై పడిపోయారు అక్కడే ఉన్న కొంతమంది హెచ్ కె ఆర్ టోల్గేట్ న్స అంబులెన్స్ వాహనానికి ఫోన్ చేసి విషయం తెలియజేశారు విషయం తెలుసుకున్న సిబ్బంది శ్రీనివాస్ రాకేష్ గాయపడ్డ రామిరెడ్డి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మహాత్మా గాంధీ చిత్రపటానికి వినతి పత్రం

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, అమలు చేయడంలో విఫలం రాయికోడ్ మండల బిఆర్ఎస్ నాయకులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి మోసం చేసిందంటూ ఇచ్చిన హామీలను వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేయాలని జాతిపిత అయిన మహాత్మా గాంధీ విగ్రహానికి రాయికోడ్ మండలం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న అశ్రద్దని శ్రద్ధగా మార్చమని జ్ఞానోదయం కలిగించమని గాంధీ విగ్రహానికి గురువారం వినతి పత్రం అందజేశారు. యొక్క ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చేవెళ్ల విఠల్, పీఏసీ చైర్మన్ హనుమంతు , వరం వైస్ చైర్మన్ తుకారం, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు అంజి, రాయికోడ్ గ్రామం బి ఆర్ ఎస్ అధ్యక్షులు మల్లేష్, దేవదానం, జ్ఞానప్ప, బేతయ్య ,ధర్మారెడ్డి, అల్లాపూర్ ఆసిఫ్, రమేష్ ,నర్సింలు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముని విగ్రహానికి నివాళులు అర్పించిన నర్సింహారెడ్డి దంపతులు



కొండాపూర్ మేజర్ న్యూస్ :- నేడు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి ని పురస్కరించుకొని మల్లేపల్లి గ్రామ పంచాయతీ ఆవరణంలో ఏర్పాటుచేసిన మహాత్ముని విగ్రహానికి ఆయిల్ రెడ్డి నరసింహారెడ్డి దంపతులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం నాగరాణి నరసింహారెడ్డి దంపతులు మహాత్ముని విగ్రహాన్ని గ్రామపంచాయతీకి వితరణ చేశారు. అందరూ మహాత్ముని అడుగుజాడల్లో శాంతి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

# మహాత్మాగాంధీ వర్ధంతి

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలో మహాత్మాగాంధీ వర్ధంతిని కాంగ్రెస్ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,లక్ష్మీ నర్సింహాస్వామి ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్,ఏఎంసీ వైఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య,యూత్ అధ్యక్షుడు సందీప్,ఎస్సీసెల్ అధ్యక్షుడు రాములు,నాయకులు రావుల నర్సయ్య,బోనగం రమేశ్,దొనే శ్యామ్, సంతోష్,చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ అభివృద్ధిలో సెక్రెటరీల పనితీరు కీలకం

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....గ్రామపంచాయతీ అభివృద్ధిలోపంచాయతీ సెక్రెటరీల పనితీరు కీలకమని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో డివిజనల్, మండల స్థాయి పంచాయతీ అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామాలలో ప్రతిరోజు నిర్వహించే శానిటేషన్, హౌస్ టాక్స్ కలెక్షన్, గ్రామపంచాయతీ ఇన్స్పెక్షన్లు, ట్రేడ్ లైసెన్స్,



సెల్ టవర్ లైసెన్స్, ఇంటి పరిమిషన్లు, మల్టీపర్పస్ వర్కర్స్ శాలరీలు సంబంధిత అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది అన్నారు పంచాయతీ సెక్రటరీలు సంక్షేమ పథకాలు అమలులో వారి పనితీరు హర్షనీయమని, ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత, మురుగు కాలవలు, రోడ్లు, పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, తడి చెత్త పొడి చెత్త ట్రాక్టర్ ద్వారా కలెక్ట్ చేయడం సమర్థవంతంగా నిర్వహించాలన్నారు సంక్షేమ పథకాల ఆన్లైన్ డేటా ఎంట్రీలో 100% పురోగతి సాధించాలని చెప్పడం జరిగిందని పంచాయతీ సెక్రటరీలు విధుల యందు సమయపాలన పాటించాలని ఉదయం 9 గంటలకల్లా కార్యాలయాలకు హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడంతో పాటు,




వీధి దీపాలను తప్పనిసరిగా వెలిగే విధంగా చూడాలని, ప్రభుత్వ నిబంధనలకు లోబడి, ఎటువంటి ఒత్తిడిలకు లోను కాకుండా పారదర్శక సేవలు అందించాలని సూచించారు. గ్రామాలు స్వచ్ఛతకు నిలయాలుగా మారాలని పంచాయతీ సెక్రటరీల పనితీరుతోనే అది సాధ్యపడుతుందని కలెక్టర్ హితబోధ చేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, డివిజనల్ స్థాయి పంచాయతీ అధికారి సురేష్ డి ఎల్ పి ఓ నరసాపూర్ సాయిబాబా, తూప్రాన్ యాదయ్య అన్ని మండలాల ఎంపీ ఓలు, పంచాయతీ సెక్రటరీలు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.




# మహాత్మా గాంధీజీని మరిచిన కొండాపూర్ రాజకీయ పార్టీల నేతలు

కొండాపూర్ మేజర్ న్యూస్ :- మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను కొండాపూర్ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్, బీజేపీ, టీడీపీ పార్టీ ల నేతలు మరిచిపోయారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి నీ కొండాపూర్ మండలం లోని ఏ ఒక్క గ్రామంలో నివాళు లు అర్పించకపోవడం చూస్తుంటే రాజకీయ పార్టీల నేతల్లో మహాత్మా గాంధీ వర్ధంతి పై ?నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. మండల కేంద్రమైన కొండాపూర్, అనంతసాగర్, మల్లేపల్లి, గ్రామాల్లో మహాత్మా గాంధీ విగ్రహాలు ఉన్నప్పటికీ అక్కడ ఉన్న స్థానిక నేతలు కానీ మండలంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు పదవిలో కొనసాగుతున్న నేతలు ఎవరు కూడా నివాళులు అర్పించకపోవడం శోచనీయం.

# సిద్దిపేట జిల్లా నెహ్రూ యువ కేంద్ర

## ఆధ్వర్యంలో ఆటల పోటీలు



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మరియు కొమురవెల్లి రెండు మండల లా స్థాయిలోనీ ఎన్ వై కే ఆధ్వర్యంలో అన్ని ఆటల పోటీలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ ఏనుగుల నితీష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని యువత చెడు అలవాట్లు దూరంగా ఉండాలని సూచించారు . యువత క్రీడల్లో ఉన్నత స్థాయికి వెళ్లి రాష్ట్రానికి మరియు మన దేశానికి గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు. క్రీడల్లో గెలిచిన వారికి స్పోర్ట్స్ కిట్ మరియు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఫిజికల్ ఎడ్యుకేషనల్ టీచర్ గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ వై కే మిత్ర బృందం కొట్టే గణేష్ దాసరి శివకుమార్,నరేష్ వెంకటేష్,ఫరీద్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తజనసంద్రమైన ఏడుపాయల..

## -వేలాదిమంది భక్తుల మాఘ స్నానాలు



పాపన్నపేట మేజర్ న్యూస్: ఏడుపాయల మంజీర తీరం భక్తజన సాగరంగా మారింది. తెలంగాణలోనే ప్రసిద్ధి గాంచిన ఏడుపాయల శ్రీ వన దుర్గ మాత దేవస్థానం వద్ద బుధవారం మాఘ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పద్మ పురాణంలో చెప్పినట్లు మాఘ స్నానం వల్ల అందం, ఐశ్వర్యం, ఆరోగ్యం, ఆయుర్దాయం తో పాటు మంచితనం, ఉత్తమ శీలం లభిస్తాయని భావించి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండే కాకుండా కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాలనుండి విచ్చేసిన భక్తులు వేకువనే జనమేజయుని సర్పయాగస్థలి నుంచి ప్రవహించే మంజీరా నదిలో మాఘ స్నానాలు ఆచరించారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ముందు షవర్ బాత్ లు ఏర్పాటు చేశారు. భక్తులు క్యూలైన్లలో బారులు తీరి వన దుర్గమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వేలాది మంది తరలి రావడంతో దేవస్థాన పరిసరాలు భక్తులతో నిండిపోయాయి. కొంతమంది భక్తులు దుర్గమ్మకు బోనాలు, తలనీలాలు, ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల నృత్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య బోనాలు జాతరలో తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టాయి. ఈఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చూసుకున్నారు. దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్ పర్యవేక్షణలో సీఐ రాజశేఖర్, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ లు తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఉపాధి కూలీల మృతిపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగ్భ్రాంతి

✦ సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ✦ అన్ని విధాలా ఆదుకోవాలని కోరిన కేంద్ర మంత్రి
✦ ఆర్థిక సాయం, ఉద్యోగం ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పిన కలెక్టర్



అక్కన్నపేట్, మేజర్ న్యూస్ : సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరిలో ఉపాధి హామీ పనులు చేస్తుండగా బండరాళ్లు మీద పడి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మహిళలు మృతి చెందడంపట్ల కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుండి ఢిల్లీ వెళుతున్న బండి సంజయ్ విషయం తెలిసిన వెంటనే సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి ఫోన్ ఘటనకు గల కారణాలపై ఆరా తీశారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఉపాధి హామీ పథకం పనులు చేస్తుండగా మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ.2 లక్షల సాయం అందిస్తామని, దీంతోపాటు మృతులు మహిళా పొదుపు సంఘాల్లో కొనసాగుతున్నందున మరో రూ.10 లక్షల వరకు ఆర్థిక సాయం వచ్చే అవకాశం పరిశీలిస్తున్నామని వెల్లడించారు. దీంతోపాటు ఆ కుటుంబంలో ఎవరైనా అర్హులుంటే ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కూడా ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## కూచారం గ్రామంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం నిరసన



తూప్రాన్ మేజర్ న్యూస్ : కూచారం గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీ లతో పాటు 420 హామీలు ఇచ్చి నేటికీ 420 రోజులు పూర్తవుతున్న సందర్భంగా, వాళ్ళు ఇచ్చిన 420 హామీలలో కనీసం 10% కూడా అమలు కాలేదని నిరసన తెలియజేస్తూ కూచారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి నివాళు లర్పిస్తూ, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరుచుకొని ప్రజలకు ఇచ్చినటువంటి 420 హామీలు ఆరు గ్యారంటీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి నరేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్, అర్కల రమేష్ ముదిరాజ్, అనంతారం వీరేష్ గౌడ్ నాయిని నందు గౌడ్, తేలు సుధాకర్, అనంతరం నరేష్ గౌడ్, చింపుల మురళి, తొంట శంకర్, యావపురం కృష్ణ, బోయిని అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



మద్దూర్/దూల్మిట్ట మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి చొరవతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైలెట్ ప్రాజెక్టులో భాగంగా కూటిగల్ గ్రామాన్ని ఎంపిక చేసి లబ్ధిదారులకు రైతు భరోసా ఆహార భద్రత కార్డులు, ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు అందించడానికి హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి రాహుల్ గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్,రోడ్డు నిబంధనల గురించి

### ర్యాలీ నిర్వహించిన చేర్యాల ఎస్ఐ నిరేష్



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల :జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈరోజు చేర్యాల ఎస్ఐ నిరేష్, చేర్యాల పట్టణంలో విద్యార్థినీ విద్యార్థులతో ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి స్లొగన్స్ చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా ఎస్ఐ నీరేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి తెలుసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. మరియు 1 డ్రంక్ అండ్ డ్రైవ్.2 సీటు బెల్టు వాడకం.3 హెల్మెట్ వాడకం.4 అతివేగం.6 రాంగ్ సైడ్ డ్రైవింగ్ 7 సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దు.8 త్రిబుల్ రైడింగ్.9.మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని ధర్మారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి చొరవతో తమ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ కి ఎంపిక చేసి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను రైతు భరోసా రైతు ఆత్మీయ భరోసా ఆహార భద్రత కార్డులు ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులకు మా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటాం

### జాతీయ రోడ్డు మసోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే






నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని మంగళ్ పెట్ లో గల బస్ డిపో లో గురువారం జాతీయ రోడ్డు మసోత్సవాల్లో పాల్గొన్న ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల.సంజీవ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు మా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే అన్నారు మరియు ఆర్టీసీ లో పనిచేసే డ్రైవర్లు బస్సులను జాగ్రత్తగా నడపాలన్నారు ప్రజలు కూడా ఆర్టీసీ కార్మికులు సహకరించాలన్నారు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ప్రజలకు సురక్షితంగా సౌకర్యవంతంగా ఉంటుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ రమేష్ చౌహాన్ డిపో మేనేజర్ ఆర్టీసీ కండక్టర్లు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి

### ఎమ్మెల్యే పల్లా వినతి పత్రం



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి 420 రోజులు పూర్తి చేసుకొని 420 హామీలతో ప్రజలను మోసం చేసి గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపిస్తూ జాతిపిత మహాత్మా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా గురువారం చేర్యాల మండలకేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ తరుపున గాంధీ విగ్రహానికి జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పూలమాల వేసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ప్రజలు, రైతులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు పరచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పెద్దలకు కొద్దిగా విజ్ఞత బుద్ది నేర్పి ఈ వాగ్దానాలు అమలు చేసే విధంగా వారికి బుద్ధి ప్రసాదించాలని గాంధీజీ గారికి వినతి పత్రం అందించడం జరిగింది.

# చేర్యాల గడ్డ స్ఫూర్తితో రెవెన్యూ డివిజన్ సాధిస్తాం

● ఐక్యం పోరాటాలకు సిద్ధంచేర్యాల కళలకు కాణాచిఇక్కడ అన్ని కార్యాలయాలు ఉన్నాయి..

● చిన్న కోరికను నెరవేర్చాలి ● ఒక్క జీవో ఇస్తే చాలు రెవెన్యూ డివిజన్ వస్తది● రెవెన్యూ డివిజన్ సాధన కొరకు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి.



చేర్యాల మేజర్ న్యూస్: ఈ గడ్డ స్ఫూర్తితో చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధిస్తామని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు అన్నారు. గురువారం చేర్యాలలో రెవెన్యూ డివిజన్ సాధన కొరకు అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గాంధీ సెంటర్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు ఏర్పాటు చేసిన ర్యాలీలో ఎమ్మెల్యే పల్లా గారు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా గారు మాట్లాడుతూ. చేర్యాల రెవెన్యూ డివిజన్ ను సాధిద్దాం. జేఏసీ ఆధ్వర్యంలో శాంతియుతంగా ఈ ప్రాంత సమస్యపై ఏర్పాటు చేసుకున్న సభకు పర్మిషన్ ఇవ్వడానికి వెనక్కి పోతున్నారు. పోలీస్ వాళ్లకు ఈ సందర్భంగా హెచ్చరిక చేస్తున్నా. తెలంగాణ పోలీస్ వ్యవస్థ ఆనాడు ఉద్యమంలో జేఏసీ ఆధ్వర్యంలో నడిచింది. ఈనాడు ప్రజల కోరిక మేరకు పోలీసులు కూడా భాగం కావాలి తప్పా, వేరే విధంగా ఉండొద్దు. మనం ఏ వర్గం నుంచి వచ్చామో కాదు.. ఏ ప్రాంతం నుంచి వచ్చామో కాదు..ఏ ప్రాంతంలో పని చేస్తున్నామో ఆ ప్రాంత ప్రజల కోరికను తీర్చడానికి మాత్రమే పనితనం ఉండాలి. ప్రభుత్వానికి ఉద్యోగస్తులుగా ఉన్నాం. ఈ ప్రాంత కోరికను ప్రభుత్వానికి తెలియచేయాలని ఇంటెలిజెంట్స్ వారిని కోరుతున్నా. రిటర్మెంట్ అయిన ప్రతి ఉద్యోగస్తుడు రెప్రజెంటేషన్ పంపించారు. అందరూ ఇక్కడే ఉన్నారు. ఆటో కార్మికులు, పండ్ల విక్రయదారులు, మిగితా వ్యాపార వర్గాలు.. మేధావులుగా ఉన్న అడ్వకేట్ లు, డాక్టర్ లు, ఇంజనీర్లంతా కూడా ఒక్కటే చేర్యాల రెవెన్యూ డివిజన్ కావాలని కోరుతున్నారు. 1946 నుంచి 1951 వరకు తెలంగాణ సాయుధ పోరాటం జరిగినప్పుడు ఈ ప్రాంతంలో ఉన్న ప్రతి గ్రామం ఆనాడు ఉద్యమ కేంద్రంగా ఉంది. ఆనాడు భూమి కోసం, భుక్తి కోసం, బానిస విముక్తి కోసం పోరాటం చేసిన చేర్యాల ప్రాంతంలోని ప్రతి గ్రామం.. ప్రతి ఒక్కరు ప్రాణం పోయినా సరే ఆత్మగౌరవం ఉండాలి.. బానిసత్వం ఉండొద్దని పోరాడారు. 100 మంది చనిపోయిన వీర బైరాన్ పల్లి కావొచ్చు.. కూటిగల్, సలాకాపూర్, మద్దూర్, చేర్యాల కావొచ్చు. ప్రతి గ్రామంలో ఏ స్తూపం చూసిన ఆ పోరాట స్ఫూర్తి రూపాలుగా ఉన్నాయి. కమ్యూనిస్టు, నక్సలైట్ ఉద్యమంలో కూడా ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు చైతన్యవంతంగా ముందే ఉన్నారు. ప్రతి గ్రామం నుంచి అనేక మంది యువకులు ప్రాణాలు అర్పించారు. సమసమాజం కావాలని, పేద ప్రజలకు అండగా ఉండాలి. ఆనాడు తృణప్రాయంగా నక్సలైట్ ఉద్యమంలో ప్రాణాలను త్యాగం చేసిన గడ్డ చేర్యాల ప్రాంతం. తొలి, మలి దశ తెలంగాణ పోరాటంలో ఏనాడూ కూడా వెనుకడుగు వేయలేదు. సిద్దిపేటకు నాభిగా ఉంటే పక్కనే ఊపిర్లు ఊదిన గడ్డ చేర్యాల. ఉద్యమాలు, ప్రాణాలు, త్యాగాలు అంటే ఏనాడైనా ముందుగానే చేర్యాల ప్రాంతం ఉంది. చేర్యాల ప్రాంతంలో రేబర్తి వాసి అందే శ్రీ ఉద్యమానికి అనేక పాటలు రాశారు. ఈ ప్రాంతం నుంచి జేఏసీ వాళ్లు పార్టీలకు అతీతంగా అనేక మంది రాజకీయ నాయకులు అభిప్రాయం అడగాలి. నేను ఈ కార్యక్రమానికి వస్తుంటే రావొద్దని రాజకీయకోణంలో అడ్డుకునే ప్రయత్నం చేశారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ ధర్నాకు ప్రతి గ్రామం నుంచి నాయకులు, యువకులు వేలాది సంఖ్యలో తరలి వచ్చారు. మీ అందరికి సలాం చేస్తున్నా.. ఖచ్చితంగా మన కోరిక నెరవేరుతుంది. నేను ఏది అయితే మాట ఇచ్చానో, నాకు మొట్ట మెదటి అసెంబ్లీలో అవకాశం వస్తే మొదటి కోరిక చేర్యాల ప్రాంతం రెవెన్యూ డివిజన్ కావాలని కోరాను. నియోజకవర్గ కేంద్రానికి సంబంధించిన సమస్యలు ఉంటే జనగామకి వెళ్లాలి. రెవెన్యూకి సంబంధించిన సమస్యలకు సిద్దిపేటకి పోవాల్సి వస్తుంది..వ్యవసాయా నికి సంబంధించిన సమస్యలకు గజ్వేల్ డివిజన్ కి పోవాల్సి వస్తుంది..పోలీస్, ఎలక్ట్రిసిటీ సమస్యలకు హుస్నాబాద్ కి పోవాల్సి వస్తుంది. ప్రజలకు సమస్యలు వస్తే నాలుగు దిక్కులు పోవాల్సిన పరిస్థితి నెలకొందని సభలో చెప్తుంటే మంత్రి వెంకట్ రెడ్డి కూడా కచ్చితంగా ఇవ్వాలని చెప్పారు. ఆ తరువాత సీఎం, మంత్రులు పొంగులేటి, వెంకట్ రెడ్డి, కొండా సురేఖ కు వెంటనే లెటర్లు అందచేసా. ఆ లెటర్ ను ఆధారం చేసుకొని ఫీజుబిలిటీ రిపోర్ట్ పంపించామని కలెక్టర్ కు లెటర్ పంపించారు. వచ్చిన తరువాత కలెక్టర్ లో జరిగిన సమావేశంలో కూడా చెప్పాను. ఈ ప్రాంతానికి కొండా సురేఖ వచ్చినప్పుడు కూడా విన్నవించాను. ఒకప్పుడు చేర్యాల నియోజకవర్గ కేంద్రంగా విరాజిల్లింది. మంచి కేంద్రంగా ఉండేది.. కళలకు కాణాచిగా, అధ్యాత్మిక కేంద్రంగా ఉన్నది.. త్యాగాలకు నిలయంగా ఉన్నది.. ప్రజలకు అవసరంగా ఉన్నది.. ఈ ప్రాంత ప్రజలు కోరిక అతి చిన్నది. ఇప్పటికే అన్ని కార్యాలయాలు వచ్చాయి.. దానికి సంబంధించిన ఇంటిగ్రేటెడ్ కార్యాలయం కూడా ఉంది.. కావాల్సిన కోర్టు కూడా వచ్చింది..కొద్ది మంది ఉద్యోగులు ఇచ్చినట్లయితే అన్ని పనులు కూడా అక్కడే చేసుకునే అవకాశం ఉంటుంది.. చేర్యాలలో వెంటనే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి.. ఒక్క జీవో ఇస్తే చాలు రెవెన్యూ డివిజన్ వస్తది. డివిజన్ సాధన కోసం నికరంగా మీ అందరితో కలిసి కానీ, అసెంబ్లీలో కానీ ఖచ్చితంగా రెవెన్యూ డివిజన్ సాధించే వరకు పోరాటం చేస్తాను. మొన్నటి గ్రామ సభకు మంత్రిని ఎందుకు రానివ్వటలేదంటే మా మీద గుడ్లు, టమాటాలు విసిరారు. మీ దాడులకు భయపడే వాళ్లం కాదు.. బరాబర్ చెప్తున్నాం.. జైళ్లకు పోయి వచ్చాం.. లాఠీలకు తూటాలకు ఏనాడూ భయపడే వాళ్లం కాదు. ఇక్కడ ఉన్న పోరాట యోధులు, కమ్యూనిస్టుల స్ఫూర్తితో ఈ ప్రాంతంలో పుట్టిన బిడ్డగా ఖచ్చితంగా చేర్యాల డివిజన్ సాధనకై ముందు ఉంటా. మీలాంటి ఉడుత ఊపులకు పిట్ట బెదిరింపులకు భయపడేది లేదు. ప్రజలు ఏది కోరితే ఆ కోరిక కోసం వారు ముందుండి నిలబడతాం.. ప్రజల పక్షాన పోరాటం చేస్తాం. ప్రజలకోసం పని చేస్తాం. చేర్యాలకు వచ్చినపుడు నెల రోజుల్లో అయినా చేర్యాల ప్రాంతంలోని 53గ్రామాలు, 12వార్డుల్లో పెద్ద మెజారిటీ ఇచ్చారు. కాబట్టి నా బాధ్యతగా నేను పోరాటం చేస్తాను.. శాంతియుతంగా పోరాడుదాం.. మిగితా గ్రూప్ల ను ఇక్కడికి తీసుకొద్దాం. బరాబర్ గా చేర్యాల డివిజన్ సాధిద్దాం. అని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# 6లక్షల 50వేల విలువగల ఎండు గంజాయి గంజాయి పట్టివేత

మునిపల్లి మేజర్ న్యూస్ : ముంబై నుంచి హైదరాబాద్కు అక్రమంగా మూడు వాహనాల్లో తరలిస్తున్న రూ ఆరు లక్షల 50వేల విలువగల రెండు గంజాయిని మునిపల్లి పోలీసులు గురువారం నాడు మునిపల్లి మండలం కంకల్ టోల్ ప్లాజా వద్ద పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి మునిపల్లి పోలీస్ స్టేషన్లో సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవరావు, సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్ లు సిఐలు, ఎస్సైలు, సిసిఎస్ పోలీసులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ఒడిస్సా రాష్ట్రం గజపతి జిల్లాకు చెందిన వికాస్ కుమార్ మాలి, సునీల్ కుమార్ సాహెూ, సంతన్ జానీ, అక్షయ్ కుమార్ గమంగో, రాజకుమార్ బర్దన్, మహారాష్ట్రకు చెందిన దూకల్లె వసంత్ బాబురావు, హనుమంత్ రామదాసు పవార్ లు గ్యాంగా ఏర్పడ్డారు. అయితే ఒడిస్సా రాష్ట్రం నుంచి వికాస్ కుమార్ మాలీ ఎండుకొద్దాయిని సేకరించి ఎవరికి తెలియకుండా కార్లలో ప్రత్యేక క్యాబిన్లు ఏర్పాటు చేసి మహారాష్ట్రకు తీసుకువచ్చి అక్కడ నుంచి కర్ణాటక రాష్ట్రంలోని బీదర్, గుల్బర్గా మహారాష్ట్రలోని పూనే, సోలాపూర్, మాలేగావ్, వాశి, గోవా రాష్ట్రం చెందినవారికి విక్రయించి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదిస్తున్నారు. అయితే గురువారం కూడా ముంబై నుంచి హైదరాబాద్కు అక్రమంగా మూడు వాహనాల్లో తరలిస్తున్నట్టు పక్క సమాచారం అందడంతో సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు, సిసిఐ పోలీసులు



వాహనాలు చేపట్టి అనుమానం ఉన్న మూడు వాహనాలను తనిఖీ చేయగా అందులో ఎండు గంజాయి ఉన్నట్టు గుర్తించారు. దీంతో నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా వాహనాల్లో 32 కిలోల ఎండు గంజాయి ఉన్నట్టు నిందితులు ఒప్పుకున్నట్టు వారు తెలిపారు. దీంతో పట్టుబడిన వాహనాలు, రూ 50 వేల నగదు, 10 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని మునిపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన ఎండు గంజాయి విలువ సుమారు 6,50,000 ఉంటుందని పోలీసులు నిర్ధారించారు. ఈ ప్రెస్ మీట్ లో కొండాపూర్ సిఐ వెంకటేశం, మునిపల్లి, పుల్కల్ ఎస్సైలు రాజేష్ నాయక్, పాటిల్ క్రాంతికుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్లు శివకుమార్, రాము నాయుడు, శ్రీకాంత్, ఏఎస్ఐ మాణిక్ రెడ్డి, సిబ్బంది రేఖ్య, మథిన్, శశి, అన్వర్, సలీం, ప్రశాంత్, వాందాస్, ఉదయ్ కిరణ్, మోహన్, సతీష్, ఆసిఫ్ , హనీఫ్, పాండు తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ కూలీలు మరణించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి

హుస్నాబాద్, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో గుంత తీసే క్రమంలో ఇద్దరి ఉపాధి హామీ కూలీలు మరణించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనకు సంబంధించిన కారణాలపై జిల్లా కలెక్టర్ మను చౌదరితో మాట్లాడారు. ఉపాధి హామీలో ఇద్దరి మరణానికి కారణమైన ఘటనపై జిల్లా అధికారులతో విచారణకు ఆదేశించారు. గాయపడిన మరో ఇద్దరికి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. మరణించిన ,గాయపడిన ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా కల్పించారు.

# పన్ను ఎగవేతకు పాల్పడితే చర్యలు తప్పవు

## నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామికవాడలో ఈ నెల 25వ తేదీన మున్సిపాలిటీలో పన్ను ఎగవేత,దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జాకు స్కెచ్ అనే నేటి దినపత్రిక సూర్య కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. ఈ మేరకు ఆర్వో నర్సింలు కబ్జాకు గురైన ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా మున్సిపాలిటీ పన్ను చెల్లింపుల్లో అవకతవకలు పాల్పడి ఉంటే విచారణ జరిపి అసెస్మెంట్ చేస్తామని పేర్కొన్నారు. నిర్వాహకులు ఓ రేకుల గది నిర్మాణానికి అనుమతులు తీసుకొని ఆపై అక్రమంగా ప్రభుత్వ భూమి, నాలాని కబ్జా చేస్తూ ప్రహరీ గోడ నిర్మించడం తో మున్సిపాలిటీకి పన్ను చెల్లింపులు చేసిన రసీదులను పరిశీలిస్తామని తెలిపారు. ప్రభుత్వ స్థలం ఏ మేరకు కబ్జాకు గురైందో టౌన్ ప్లానింగ్ అధికారులు విచారణ జరిపి తగు విధంగా చర్యలు తీసుకుంటారని సూచించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామన్నారు. ఇష్టారాజ్యంగా స్థలాలను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా నేటి దినపత్రిక సూర్య లో వచ్చిన కథనంపై అదే రోజున టౌన్ ప్లానింగ్ సిబ్బంది సంబంధిత స్థలాన్ని కమిషనర్ మంగతాయారు ఆదేశాల మేరకు తనిఖీ చేశారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,పాల్గొన్నారు.

# రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

## : కడవేరుగు ఏఈఓ సమజాత



రైతు భరోసా పథకానికి కొత్త పట్టాదారు పాసుబుక్ వచ్చిన రైతులందరు దరఖాస్తు చేసుకోవాలని కడవేరుగు వ్యవసాయ అధికారి సమజాత కోరారు. గురువారం కడవేరుగు రైతు వేదిక వద్ద రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ. జనవరి 1 2025 వరకు పట్టాదారు పాస్ బుక్ ఉన్న రైతులు అర్హులని,రైతు భరోసాకు అర్హులైన వారు పట్టా పాసుబుక్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ లను వ్యవసాయ అధికారులకు అందజే యాలని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియం చేసుకోవాలని ఆమే కోరారు. ఈకార్యక్రమంలో ఏఈఓ సమజాత, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజలపై కపట నాటకాలు

**రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. దాడువై పవన్ కుమార్.**

**రాయికోడ్,రైతు భరోసాపై ఉత్తమాటలే, భరోసా పై భంగపాటే, మండలానికి ఒక గ్రామంలోనే రావడంతో ఆవిరైన ఆశలు**

**ఆ 4 పథకాలు ఆగినట్టే.1. రైతు భరోసా,2. ఇందిరమ్మ ఇండ్లు,3. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,4. రేషన్ కార్డులు.**

**రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు ప్రారంభించిన నాలుగు పథకాలకు బ్రేక్ కోడ్ గురించి తెలిసే 26న ప్రారంభించారా.?**

మూడు రోజులకే పరిమితమైన హడావిడి. ఈ ఏడాదంతా వరుసగా ఎన్నికలే. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన. నాలుగు పథకాలకు బ్రేక్ పడింది. ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించడంతో, నిబంధనల ప్రకారం ఆ పథకాలను నిలిపివేయాల్సి ఉంటుందని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి. దీంతో ప్రారంభించిన 3 రోజులకే ఆ పథకాలు మూలన పడ్డాయన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి. తూతూ మంత్రంగా పథకాలను ప్రారంభించిన. రైవంత్ రెడ్డి సర్కార్ అమలుకు ముందే కోడ్ వంకతో వాటిని పక్కన పెట్టేందుకు సిద్ధమైంది. ఈ ఏడాదంతా వరుసగా ఎన్నికలు ఉండటంతో ఆ పథకాలు ఇప్ప ట్లో అమలయ్యే అవకాశమే లేదన్న చర్చ గ్రామలలో జరుగుతున్నది. రైతు భరోసా పథకం అమలు విషయంలో రేవంత్రెడ్డి ప్రభుత్వం ఆది నుంచే అన్నదాతలను మోసగిస్తున్నది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం సిద్ధమవగా. ఎన్నికల కోడ్ పేరుతో కాంగ్రెస్ పార్టీ నిలిపివేయించిన సంగతి తెలిసిందే. అధికారంలోకి రాగానే రైతు భరోసా కింద ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ఇస్తామని ఆ పార్టీ ఊదరగొట్టింది. అనంతరం అధికారంలోకి వచ్చాక క్యాబినెట్ సబ్ కమిటీ పేరుతో రేవంత్రెడ్డి సర్కారు కాలయాపన చేసింది. గత 14 నెలల్లో మూడుసార్లు రైతులకు పెట్టుబడి సాయం అందించాల్సి ఉండగా రెండుసార్లు మొండిచెయ్యి చూపింది అని పవన్ కుమార్ అన్నారు. ఈ నెల 4న క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం జరిగింది. కనీసం ఆ మరుసటి రోజు నుంచే ఆ పథకాన్ని అమలు చేస్తే ఇప్పటికే రైతుల ఖాతాల్లో నిధులు జమ అయ్యేవి అని పవన్ కుమార్ తెలియజేసారు. కానీ, రైతులను ఊరించిన రేవంత్ రెడ్డి సర్కారు. చివరికి ఈ నెల 26 నుంచి ఆ పథకాన్ని అమలు చేసింది. ముందుగా ఎంపిక చేసిన గ్రామాల్లోని వారికి మాత్రమే రైతు భరోసా వేస్తామని చెప్పింది. దాన్ని కూడా అరకొర గానే జమ చేసింది. ఇప్పుడు ఎన్నికల కోడ్ రావడంతో మిగతా రైతులకు మార్చి 4 వరకు రైతుభరోసా నిధులు అందే అవకాశం లేదు.



ఇందిరమ్మ ఇండ్లకు మోక్షమెప్పుడు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం నిరుపేదలు 14 నెలలుగా ఎదురుచూస్తున్నారు. అప్పుడు ఇప్పుడు అంటూ వారిని ఊరిస్తూ వచ్చిన రేవంత్రెడ్డి సర్కారు. ప్రజల నుంచి ఒకటికి రెండుసార్లు దరఖాస్తులు తీసుకుంది. చివరికి గ్రామాల్లో వివాదాలు, ఘర్షణల మధ్య ఈ నెల 26న పథకాన్ని ప్రారంభించింది. కానీ, ఇప్పుడు ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిధులు విడుదల చేయలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో ఇందిరమ్మ ఇండ్లకు మరోసారి బ్రేక్ పడిందని, ఆ పథకానికి ఇప్పట్లో మోక్షం కలిగేలా లేదని అర్హులు వాపోతున్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులది కూడా ఇదే పరిస్థితి. ఆగిపోయిన నాలుగు పథకాలు ఈ ఏడాది తిరిగి ప్రారంభమయ్యే పరిస్థితి లేదు. ప్రస్తుతం అమల్లోకి వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ మార్చి మొదటి వారంలో ముగుస్తుంది. ఆ తర్వాత మరోసారి ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు స్థానిక, మున్సిపల్, జీహెచ్ఎంసీ ఎన్నికలతో ఈ ఏడాదంతా కోడ్తోనే గడిచిపోనున్నది. దీంతో ఆ 4 పథకాలకు ఈ సంవత్సరంలో మోక్షం కలిగే అవకాశం లేదు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఈ 4 పథకాలను ఈ నెల 26న ప్రారంభించనట్టు స్పష్టమవుతున్నది అని పవన్ కుమార్ అన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఉన్న పథకాల అమలే కాంగ్రెస్ ప్రభుత్వానికి భారంగా మారింది. ఇలాంటి సమయంలో కొత్త పథకాల అమలు సాధ్యం కాదని ఆర్థిక నిపుణులు పదే పదే స్పష్టం చేస్తున్నారు. అందుకే తూతూ మంత్రంగా పథకాలను ప్రారంభించి ఎన్నికల కోడ్ పేరుతో వాటి అమలును నిలిపివేసేలా రేవంత్రెడ్డి సర్కారు ప్లాన్ చేసినట్టు స్పష్టంగా తెలుస్తున్నది. ఆ పథకాలను అమలు చేయాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే వెంటనే ఎన్నికల సంఘానికి లేఖ రాసి, అనుమతి తీసుకోవాలని రైతులు ప్రజలు సూచిస్తున్నారు అని. రాయికోడ్ మండలం. బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్ తెలియజేసారు.

## రైతులు రైతు భరోసా పథకానికి క దరఖాస్తు చేసుకోవాలి : ఏఈఓ రాకేష్



కోహెడ మేజర్ న్యూస్:మండలం లోని పరివేద గ్రామం లో 2024-25 యాసంగి పంట రైతు భరోసా కోసం దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 2024-25 యాసంగి రైతు భరోసా కోసం జనవరి 01 2025 తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు వెంటనే రైతు భరోసా కోసం తమ1.పట్టాదారు పాసు బుక్కు,2.ఆధార్ కార్డు,3.బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లతో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు ఇప్పటివరకు రైతు భరోసా పడుతున్న రైతులు ఎవరు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని కొత్తగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతుల మాత్రమే రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చాడ రాజ మల్లా రెడ్డి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బోరంచ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండలం బోరంచ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన నల్ల పోచమ్మ దేవాలయంలో గురువారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి తీసుకొని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని అమ్మవారిని కోరుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అలాగే బోరంచ గ్రామానికి చెందిన కోడూర్ పోచయ్య కుమారుడు రమేష్ వివాహం ఆదివారం రోజున ఉండగా వారికి అమ్మవారి గుడిలో కలిసి ముందుగా శుభాకాంక్షలు తెలియజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ సర్పంచ్ పండరి ఉప సర్పంచ్ సునీల్, అశోక్ రజాక్ ప్రభాకర్ ఆంజనేయులు తరుణ్, నరసింహులు యాదవ్, ప్రశాంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన తాహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి కి సన్మానం



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: కుకునూరుపల్లి తాహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి విధులు నిర్వహించి బదిలీపై భూంపల్లి అక్బర్పేట్ మండల తాహసిల్దార్ గా వెళ్లారు. గురువారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు,మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తొగుట సిఐ లతీఫ్,ఎస్ఐ శ్రీనివాస్,ఎంఈఓ బి.సత్తయ్య ఎఓ గోవిందరాజు.ఏఈ రాజేంద్రప్రసాద్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ సుజాతను మరియు బదిలీపై వెళ్లిన మల్లికార్జున్ రెడ్డికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.15 నెలల పాటు సమర్థవంతంగా విధులు నిర్వహించి తాహసిల్దార్ బదిలీపై వెళ్లడం బాధాకరంగా ఉందని అన్నారు. ఉద్యోగరీత్యా బదిలీలు సహజమేనని అన్నారు. ఆయన సేవలు అభినందనీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు.మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ. సహకరించిన వివిధ పార్టీల నాయకులకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర మాజీ ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, రెడ్డమైన రవీందర్,మంగోల్ మాజీ సర్పంచ్ పుల్లజీ కిరణ్ చారి,మాత్పల్లి మాజీ సర్పంచ్ మైపాల్,మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి,రాగం వెంకటేష్,కనకయ్య రవి యాదగిరి జూనియర్ అసిస్టెంట్ జాంగిర్,ఆర్ఐ సత్యనారాయణ,మండల రెవెన్యూ స్టాఫ్, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## రహదారి పనుల్లో నిర్లక్ష్యం

**-ఇళ్ళ ముందు భారీగా నిలుస్తున్న మురికి నీరు**

**-పట్టించుకోని కాంట్రాక్టర్**



సిద్ధిపేట రూరల్,మేజర్ న్యూస్:ఎలకతుర్తి నుండి మెదక్ వరకు జరుగుతున్న నేషనల్ హైవే పనులలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా, మురికి నీరు పలు ఇండ్ల ముందు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే సిద్ధిపేట రూరల్ మండలం ఇరుకోడు గ్రామంలో హైవే పనుల్లో భాగంగా, రోడ్డును నిర్మించడంలో భాగంగా కల్వర్టును తీసిన కాంట్రాక్టర్ సగం మేరకు మాత్రమే దానిని నిర్మించి వదిలేసాడు. దీంతో ఇళ్లలోనుండి వచ్చే మురికి నీరు ఆ కల్వర్టులో నిండిపోయి సమీపంలో ఉన్న గృహాలకు దుర్వాసనతో పాటు, నీరు నిలవడంతో దోమలు, ఇతర క్రిమి కీటకాల తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై సదర్ కాంట్రాక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ అతను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నాడని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి పనులను పూర్తి చేయించాలని వారు కోరుతున్నారు.

## అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ శ్రేణులు**

**- హామీల అమలులో ప్రభుత్వం విఫలం**

**: మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్**



కౌడిపల్లీ మేజర్ న్యూస్: అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నారని, అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు కళ్ళు తెరిపించాలని ప్రభుత్వం ఏర్పడి 420 రోజులైనా ఇచ్చిన హామీలు అమలు చేయడంలోవిఫలమైందని మండల బిఆర్ఎస్ శ్రేణులు గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని రైలాపూర్ గేటు సమీపంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా రామా గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అవుతున్న ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్ళు తెరిచే విధంగా గాంధీ మహాత్ముని వేడుకున్నట్లు తెలిపారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తిచేసుకుంటోంది. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారని ఈ సందర్భంగా మండిపడ్డారు.మహాత్మ గాంధీ విగ్రహాలకు సమర్పించే వినతిపత్రంలోని సారాంశం ఓ మహాత్మా... మీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి, మీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించాం.. సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం.. తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని, తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా, అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాం.. అని వినతి పత్రం లో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్మెపేట ఎల్లం ఉప సర్పంచ్ నరహరి, నాయకులు నర్సింలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం - మహాత్మాగాంధీకి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



కోహెడ మేజర్ న్యూస్:ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలం వెల్లదీస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో జాప్యం చేస్తుందంటూ మహాత్మా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తి చేసుకున్నప్పటికి మోసపూరిత హామీలతో కాలం వెల్లదీస్తుందన్నారు. రైతుభరోసాకు 15 వేలు ఇస్తామని రైతులను మోసం చేసిందన్నారు. పెట్టుబడి భారం తట్టుకోలేక ఇప్పటికే 410 మందికిపైగా రైతుల బలవన్మరణాలకు కారణమైందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు ప్రతినెలా 2500 ఇస్తామని, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అందిస్తామని, వృద్ధులు, వితంతువుల పింఛన్లు 4 వేలకు పెంచుతామని, యువతకు 2 లక్షల ఉద్యోగాల హామీని, జాబ్ క్యాలెండర్ వాగ్దానాన్ని ఆదమరిచారన్నారు. ఇప్పటికైన ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, మాజీ వైస్ఎంపీపీ తడకల రాజిరెడ్డి, నాయకులు భీంరెడ్డి రాజిరెడ్డి, కొక్కుల సురేష్, సంది శ్రీనివాస్రెడ్డి, గవ్వ వంశీధర్రెడ్డి, గవ్వ కిషన్రెడ్డి, మెతుకు లింగారెడ్డి, కుమారస్వామి, అబ్దుల్ రహీం, ఇప్పలపల్లి కృష్ణమూర్తి,గ్రామ శాఖ అధ్యక్షులు వట్టిపల్లి రవీందర్రెడ్డి,యువత అధ్యక్షులు తాడిచెట్టు రాజు,దాశెట్టి ఆశిరెడ్డి, వట్టిపల్లి రాజిరెడ్డి, బాకూరి మహేందర్, జాలిగాం ఎల్లయ్య, చిల్వూరి ప్రశాంత్,సిరిగిరి సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయంలో తడి పొడి చెత్త పై అవగాహన : ఎంపీడీవో శేషాద్రి




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండల ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం నాడు ఐటిసి సునేహ్రాకల్ వాష్-ఐ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషాద్రి ఎంపీఓ సతీష్ గారు అదేవిధంగా గ్రామపంచాయతీ సెక్రటరీలు,ఎంపీడబ్ల్యు వర్కర్లు వారికి అవగాహన కల్పించారు, ఈ సమావేశంలో ఎంపీడీవో శేషాద్రి మాట్లాడుతు ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచడంలో ఆచరణాత్మక ప్రయోజనాలను వివరించడం అదేవిధంగా పంచాయతీ కార్మికులు మరియు పారిశుధ్య కార్మికులు ఈ పద్ధతుల గురించి గ్రామ స్థాయిలో అవగాహన కల్పించడంలో కీలకమైన పాత్ర పోషించాలని వారికి ఎంపీడీవో సూచించారు, అక్రమ మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను పారవేయడం, కాల్చడం ద్వారా పర్యావరణాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని అలాగే దీని ద్వారా గాలి, నీరు, నేల కలుషితం అవుతుందని వారు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీఓ సతీష్ గారు ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణపై మాట్లాడడం జరిగింది అంతేకాకుండా ఐటీసీ వాష్ స్వచ్ఛంద సంస్థ యొక్క ప్రతినిధులు అయిన ఏపీవో బి.జనార్ధన్ గారు, కమ్యూనిటీ మొబిలైజర్ ఆర్.మల్లేష్ గారు, మరియు హైజిన్ ఎడ్యుకేటర్ ఎం.మహేష్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల సుందరీకరణ





కొండాపూర్ మేజర్ న్యూస్: మండలం లోని ఎమ్ పి పి ఎస్చెర్ల గోపులారం పాఠశాలను ప్రధానోపాధ్యాయుడు సదా కుల లక్ష్మణ్ గారి ఆధ్వర్యంలో ఆకర్ష వంతంగా పెయింటింగ్స్,చిత్రపటాలు, కాంపౌండ్ వాల్స్ కు కార్టున్ బొమ్మలు మరియు స్కూల్ ఆవరణం మె-ంత్తము పచ్చదనం తో కళకలాడుతుంది. స్కూల్ లో ఉన్న గోడలకు వేయించిన విద్యాభ్యాసాలు విద్యార్థులకు తమ ప్రగతిని పెంచే విధంగా వున్నాయి . ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తామని తమ సొంత ఖర్చులతో 50వేల రూపాయల తో పాఠశాలను సుందరీకరించామని తనకు సహకారం అందించిన ప్రదీప్ కుమార్. అంగన్వాడీ టీచర్ అనసూయ. సహకారంతో పాఠశాలను సుందరీకరించామని తెలిపారు.

## ప్రమాదాల నివారణకు వాహనదారులు నిబంధనలు పాటించాలి




మద్దూరు/మేజర్ న్యూస్ : ప్రమాదాల నివారణకు వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మద్దూరు మండల కేంద్రంలో విద్యార్థులతో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై షేక్ మహబూబ్ మాట్లాడుతూ వాహనదారులు ఏం చేస్తున్న సమయంలో విధిగా హెల్మెట్ సీట్ బెల్ట్ ను పెట్టుకోవాలని రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను మానసికంగా శారీరకంగా ఆర్థికంగా కృంగదీస్తాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఆటోలో పరిమితి నుంచి ప్రయాణికులను కూర్చోబెట్టరాదన్నారు. రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన సీఎం సహాయనిది మంజూరైన చెక్కులను గురువారం నాడు మండల కేంద్రమైన రాయికోడ్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు రూ 1,71,4000 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి నిరుపేదలకు ఒక వరం లాంటిదని తెలిపారు యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య, నాయకులు రఫీక్, వీరేశం, మరియు తదితరులు పాల్గొన్నారు.

## అతివేగంతో ప్రయాణించి ప్రమాదాలకు గురై కుటుంబాలను శోకసముద్రంలో ముంచవద్దు

: గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి






కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: విద్యార్థి దిశ నుండి ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలిసి ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలా సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు యువకులు వివిధ వాహనాల డ్రైవర్లతో కుకునూరుపల్లి మండల కేంద్రంలోని గురువారం ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు వివిధ వాహనాల డ్రైవర్లతో, ఎంఈఓ బి.సత్తయ్య అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఏసిపి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి. తల్లిదండ్రులు మైనర్ డ్రైవింగ్ ను ప్రోత్సహించవద్దని,మద్యం సేవించి వాహనాలు నడపవద్దు,మానవ తప్పిదంవల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. అతి వేగంతో ప్రయాణించి ప్రమాదాలకు గురై కుటుంబాలను శోకసముద్రంలో ముంచవద్దని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో సిఐ లతీఫ్,ఎస్ఐ శ్రీనివాస్,సెక్రెటరీ సప్నారెడ్డి,ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## గర్భకోశ వ్యాధుల నివారణ పై పశు వైద్య శిబిరం



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూర్ మండలంలోని వంగపల్లి గ్రామ పరిధిలోగల ఉప్పరోని గడ్డ లో మండల పశువైద్యాధికారులు పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణ పై మండల పశువైద్యాధికారి మండల పశు వైద్యాధికారి డాక్టర్ హరికిషన్ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని పశువులకు గర్భకోష వ్యాధుల పరీక్షలు చేసినట్లు ఆయన తెలిపారు. దీంతో పాటు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. కొన్ని పశువులకు సూడి పరీక్షలు నిర్వహించడంతో పాటు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ ఉషారాణి, డాక్టర్ నితీష్ కుమార్, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం



కొండపాక మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని గురువారం మండల వ్యాప్తంగా గాంధీ విగ్రహాలకు బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రాలు సమర్పించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 100 రోజుల లోపు 42 0హామీలను నెరవేరుస్తామని మోసపూరితమైన మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం దాటిపోయిన నెరవేర్చకపోవడం సిగ్గు చేయడానికి అన్నారు గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ గాలకు నివాళులు అర్పించారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేసి రైతులకు రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని మిగతా హామీలను కూడా వెంటనే అమలు చేసి తెలంగాణ ప్రజలను ఆదుకోవాలని బి ఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు మండల పరిధిలోని బం దారం కొండపాక దుద్దెడ మర్పడగా సిరిసినగండ్ల తదితర గ్రామాలలో వినతి పత్రాలు సమర్పించారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ మాజీ రైతుబంధు కోఆర్డినేటర్ దుర్గయ్య ఐలయ్య కరుణాకర్ రెడ్డి చిలుముల రామ్మోహన్ రామిరెడ్డి ప్రతాపరెడ్డి నీల వెంకటేష్ మల్లేశం మహేష్ అన్వర్ షన్ లింగారెడ్డి రాఘవరెడ్డి నారాయణ బాలయ్య రాజు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## 420 హామీలపై బి ఆర్ఎస్ ఆగ్రహం



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రంగంపేట గ్రామంలోబి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ఆదేశాల మేరకు,స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పిలుపు మేరకు రంగంపేట లో గల గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేయడం జరిగింది కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎలక్షన్ లో చెప్పిన హామీలు నెరవేర్చకపోవడంతో గురువారం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు కాంగ్రెస్ నేటికీ అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏవో ఒక కుంటి సాకులు చెబుతూ కాలాన్ని వృథా చేస్తున్నారు అధికారంలో వచ్చాక 100 రోజుల్లో ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని చెప్పి హామీల పట్ల మోసపోయిన ప్రజలకు క్షమాపణ చెప్పి తక్షణమే హామీలను ప్రజలకు నెరవేర్చాలని టిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేశారు మోసపూరిత కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోయిన ప్రజలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కి మంచి బుద్ధి చెప్తారని పార్టీ నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రంగంపేట తుక్కపూర్ గ్రామాల బి ఆర్ఎస్ నాయకులు అరిగే రమేష్ కుమార్ ఆంజనేయులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగ్వార్ గ్రామంలో సీఎం మరియు మంత్రి గారికి పాలాభిషేకం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి అభినందనలతో పాటు పాలాభిషేకం చేసిన మండలంలోని నాగ్వర్ గ్రామా ప్రజలు రైతుభరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను మండల కేంద్రంలోని నాగ్వర్ గ్రామంలో 100 శాతం అర్హులైన ప్రతి ఒక్కరు లబ్ధి పొందారు. అంతే కాకుండా మండలంలో 31 గ్రామ పంచాయతీలు ఉన్న అందులో ప్రత్యేకంగా నాగ్వర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆమోదించాడు. ఈ శుభ సందర్భంగా గ్రామస్తులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటానికి నాగ్వర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామస్తులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 4 సంక్షేమ పథకాలను గ్రామంలోని లబ్ధిదారులందరికీ రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులను అందించిన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ 4 సంక్షేమ పథకాలు దామోదర్ రాజనర్సింహ చెరువుతోనే సాధ్యమైందనీ మంత్రిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈయొక్క కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీవి 420 హామీలు..!

**-మోసపూరిత పాలనపై మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం**

**-బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ**



చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 420 ఉన్నాయని, ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక కాడి తన్నేసే కార్యక్రమం చేపట్టిందని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ, మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 420 హామీలు- 420 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనకు నిరసనగా మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజాపాలనపై అనుభవం లేని రేవంత్ రెడ్డి అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని అధోగతి చేస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని ఆరు గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం 13 నెలల్లోనే బయటపడిందన్నారు. ఉచిత బస్సు తప్ప నేటికీ చేసింది ఏమీ లేదని..కళ్యాణ లక్ష్మి తులం బంగారమేది,ఆసరా పింఛన్లు నేటికీ పెంచలేదు,రైతు భరోసా ఎందుకు ఇస్తలేరు,రెండు లక్షల రుణమాఫీ యేది, నిరుద్యోగభృతి ఉసేలేదాయే,మహాలక్ష్మి పైసలు జాడేలేదని ఇలా ఆచరణ సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్, హరీష్ రావు పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉన్నదన్నారు. నేడు రేవంత్ రెడ్డి పాలన రాక్షసంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు దాటిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. హామీల పేరుతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేస్తూ ఆ పార్టీపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ములకల కనకరాజు,నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కొండం రవీందర్ రెడ్డి, మేడికాయల వెంకటేశం ముదిరాజ్, పానుగంటి రమేష్, ఇట్టబోయిన శ్రీనివాస్, గుండెల్లి వేణు, మాజీ సర్పంచ్ ఎల్లం, బంక పోచయ్య, పంపరి కనకయ్య, కొలను రఘు వర్మ, మన్నె ఆనంద్, గొల్లపల్లి రాజ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఔదార్యాన్ని చాటుకున్న కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

### వృద్ధుడి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం




జిన్నారం మేజర్ న్యూస్:వయోభారంతో మంచానికే పరిమితమైన ఓ వృద్ధుడు అనారోగ్యానికి గురై మృతి మృతి చెందిన విషయం తెలుసుకున్న సంఘ సేవకులు ఆనంద్ కృష్ణారెడ్డి పేద కుటుంబానికి అండగా నిలిచారు. మున్సిపాలిటీ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ కు చెందిన రామకృష్ణ (75) అనే వృద్ధుడు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై బాధపడుతూ గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ బిజెపి శాఖ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి బాధిత కుటుంబాన్ని నేరుగా వెళ్లి పరామర్శించారు. కష్టకాలంలో కుటుంబానికి కొడుకులా తోడుగా ఉంటూ అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ జోలికెళ్లొద్దు -ఏఎస్ఐ శంకర్ రావు



బెజ్జంకి,సూర్యన్యూస్: యువత డ్రగ్స్,మత్తు పదార్థాలు జోలికి వెళ్లి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఏఎస్ఐ శంకర్ రావు పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలోని అనుమానాస్పద ప్రదేశాలలో,టీ స్టాల్స్,హొటల్లో,పాన్ డబ్బాలు,కిరాణా దుకాణాల వద్ద నార్కోటిక్స్ డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా శంకర్ రావు మాట్లాడుతూ.యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు.మత్తు పదార్థాల రవాణా అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందన్నారు.మత్తు పదార్థాలు విక్రయించిన, రవాణా చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## బొల్లారం కొత్త కమిషనర్‌గా

### మధుసూదన్ రెడ్డి బాధ్యతలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ కొత్త కమిషనర్ గా పి.మధు-సూదన్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు.అమీన్పూర్ ఆర్ ఓ గా విధులు నిర్వర్తిస్తున్న ఆయన పదోన్నతిపై బొల్లారం కమిషనర్ గా వచ్చారు. కాగా ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన మంగతాయారు జిహెచ్ఎంసి కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ కు కార్యాలయ అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఆర్ ఓ నర్సింలు, మేనేజర్ మల్లికార్జున్ స్వామీ, వార్డు ఆఫీసర్లు, కంప్యూటర్ ఆపరేటర్ మహేందర్ రెడ్డి, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.